పాపనెత్తుకుని పోర్టర్ వెనకాలే ఓవర్ బ్రిడ్జి ఎక్కిన కళ్యాణి వెనక్కి తిరిగిచూసి "అదేమిటే అలావెళతావ్, రావే ఇటు" అంది.

అక్క పిలుపు విని ప్రస్తుతంలోకి వచ్చిన రాధిక అక్క వెనకాలే వెళ్లింది. స్టేషన్ నుంచి ఇంటికిరాగానే అడిగింది కళ్యాణి

"ఏమే రాధా, గోపాలం రాలేదేం? నిన్ను దిగబెట్టినట్టు ఉంటుంది ఇక్కడ రెండు రోజులున్నట్టు ఉంటుంది. కూడా రమ్మనక పోయావా?"

"ఏమిటో అక్కా, ఆయన సంగతి నాకేం నచ్చడంలేదు"

ఏడుపు మొహం పెట్టింది రాధిక

చెల్లెలి ముఖంలో చీకటి చూసి ఎరుగని కళ్యాణి ఎందుకలా అడిగానా అని బాధ పడింది ఇంతలో కరుణ రావడమూ - పాపని ఎత్తుకోవడమూ ఏవో కబుర్లు అయి పోయాయ్ మర్నాడు కరుణ ఆస్పత్రికివెళ్లి పోయాక రాధిక మనసులోని బాధ బయట పెడితేగాని మనసు తేరికవదని తెలుసుకుని అడిగింది "ఏం రాధా ఏం జరిగింది?"

"ఏం చెప్పనక్కా! ఈమధ్య నీ మరిది గారి ప్రవర్తన ఏం బాగాలేదు వాళ్ల ఆఫీసులో గ్రేస్ అని ఓ టైపిస్ట్ అమ్మాయి ఉంది కులాసాగా కబుర్లు చెప్పగలదు ఆమెకూ, ఈయనకూ మధ్య ఏవో ప్రేమాయణం జరుగుతోంది

"పండక్కి మా ఆడపడుచు రేఖా ఆమె భర్త మురళీ వచ్చారు

వారిద్దరికీ, మర్యాదలూ, ముద్దు ముచ్చటలూ చూట్టానికికూడా ఆయనకు తీరిక దొక్కలేదు ముక్కనుమ మర్నాడు సాయంకాలం వంటగదిలో ఏవో పనులు చేసుకుంటున్నాను అత్తయ్యగారు పురాణానికి వెళ్లారు పండగకాగానే మురళీ వెళ్లిపోయారు

రేఖా నాదగ్గరకు వచ్చింది మెల్లగా.

"వదినా నీ ఓర్పు చాలా మెచ్చుకోదగింది నీలాంటి భార్య దొరకడం అన్నయ్య అదృష్టం"

నాతో చనువుగా ఉండే రేఖ ఏమిటో చెప్మా కొత్తగా మాటాడుతోంది అనుకున్నాను

"ఏం, అలా అంటున్నావ్?"

'ఏంలేదు వదినా, అన్నయ్య ఒక గొప్ప వ్యక్తికి అన్యాయం చేస్తున్నాడు'

రేఖ ముఖం చాలా గంభీరంగా అయిపోయింది కంట్లో దుఃఖం నీడలు గొంతు గద్గదికమై పోతోంది

నాకు చెమటలు పట్టాయి

'ఏమిటి నువ్వంటున్నది?' — కొంచెం విసుగ్గానే అన్నాను

'నువ్వేం అనుకోకు వదినా నువ్ నాకు అక్క కంటె ఎక్కువైనదానివి నాఆనందానికీ సుఖసంతోషాలకీ ఎంతో కృషి దోహదం చేసిన దానివి అన్నయ్య నిన్ను అన్యాయం చేస్తున్నాడు నీలో ఏదో వింత వేదన మెదులుతోందని నేను వచ్చిన దగ్గర నుంచి అని



కుంటూనే వున్నాను."

'అదేంలేదు రేఖా, నా అదృష్టం కొద్దీ దొరికిన భర్త, నన్ను అన్యాయం చెయ్యడమేవిటీ?'

'మొన్న సంక్రాంతి నాడు సుమారు తొమ్మిదిన్నరకు అన్నయ్య ఎవరో అమ్మాయితో అప్సరా హోటల్ దగ్గర ...'

ఇంకా చెప్పబోయింది

"చాలు రేఖా ఎవరిని చూసి ఎవరనుకున్నావో, మీ అన్నయ్య సంగతి నాకు తెలియదా?" అన్నాను దుఃఖాన్ని— దిగమింగుకుంటూ.

రేఖ ఊరికి వెళ్ళిపోయిన తరవాత కారు ఒకోసారి డ్రైవర్ తెచ్చి షెడ్‌లో పెట్టేస్తూ ఉండేవాడు 'ఏం అయ్యగారు రారా' అంటే 'క్యాంప్ మీద వెళ్ళారమ్మా' అనేవాడు. ఆయన మాత్రం ఏ తెల్లవారు ఝామునకో వచ్చేవారు ఆటోమీద.

"రేఖ ముఖంలో కనపడ్డ దిగులు డ్రైవర్ ముఖం ముందే తొంగి చూస్తున్నట్టు అనిపించేది"

"వచ్చేస్తున్నప్పుడు గోపాలం ఏమీ అనలేదా?"—అంతా విన్నాక కళ్యాణి అడిగింది.

"టిక్కెట్టు ఆయనే రిజర్వ్ చేయించారు...నాకు నిజం తెలిసిపోయిందని ఆయన ఊహించినట్టు లేదు. ఇంతకీ ఇప్పుడు నేనేం చెయ్యనక్కా! ఇంటికి వెళ్ళి ఏం జరగనట్టు, బాధపడకుండా ఉంటున్నట్టు నటించడం ఎలా? నా గతేమిటక్కా!"—బావురు మంది రాధిక

"చదువుకున్న దానివి కదా ఉద్రేకపడడానికిది సమయం కాదు ఊరుకో ఏదో ఆలోచిద్దాం"

"ఇంకేం ఆలోచన? నేనేదైనా ఉద్యోగం చూసుకుంటా!"

"అదేమిటే? బంగారం లాంటి సంసారం వదులుకుని ఉద్యోగం అంటావ్! నువ్వు ఇంతకీ అపోహ పడుతున్నావేమో! నిదానంగా ఆలోచించి ఏదైనా చేద్దాం."

రాధికకి తను ఓడిపోతున్నానేమో నన్న భయం ఎక్కువైంది. భర్తను పోగొట్టుకున్నానని ఓ పక్క బాధ. ఉద్యోగం దొరకడం లేదని ఒకవంక అవమానం. ఆ అమ్మాయి మీద అక్కసు, అసూయ. మరో నాలుగు రోజులాగి అక్కతో 'గోపాలం ప్రస్తావన తెచ్చింది.

"మగవాడి మనసు అర్థం చేసుకోలేం అక్కా"

"పిచ్చిదానా, ఆడదాని మనసు మాత్రం అర్థం చేసుకోగలవా? ఓ మనిషి ఇంకో మనిషిని అర్థం చేసుకోడానికి ఎంత సంస్కారం కావాలి? నిజంగా ఒకరినొకరు అర్థం చేసుకున్న దంపతులు అదృష్టవంతులు."—నిట్టూర్చింది కళ్యాణి.

"నీకేం అక్కా! బావకు నువ్వంటే ప్రాణం."

"అయినా నేనెప్పుడూ కష్టపడలేదని ఎంత సులువుగా అనుకుంటున్నావ్. రెండేళ్ళ క్రిందట జరిగిన సంఘటన తలచుకుంటే ఇప్పటికీ నాకు విపరీతమైన లజ్జ కలుగుతుంది"

"ఏం జరిగిందక్కా?"

"మీబావ ప్రాక్టీసు నీకు తెలుసు కదా! సంఘసేవంటూ వ్యాధిగ్రస్తులకు చికిత్స చేస్తూ ఇల్లూ వాకిలీ పట్టించుకునేవారు కారు. కల్పన అని ఓ స్కూల్ టీచర్ ఉంది రెండు మూడుసార్లు మీ బావగారి దగ్గరకు వచ్చింది వాళ్ళమ్మగారిని తీసుకుని. వృత్తి ధర్మంలో వాళ్ళ ఇంటికి ఈయనా వెళ్ళడం కద్దు. ఓ రోజు రాత్రి ఆయన కోపంగా ఉండడం గుర్తించాను...చిన్న చిన్న విషయాలకు ఎప్పుడూ చిటపట లాడని వ్యక్తి ముఖంలో గాంభీర్యం వింతనిపించింది. ఓ వారం రోజులనాడు ఓ పన్నెండేళ్ళమ్మాయి మేం సాయంకాలం లానులో కూర్చుని ఉండగా వచ్చింది. అప్పటివరకూ అక్కడే కూర్చుని అప్పుడే మీ బావగారు లోపలకు వెళ్ళారు ఎవరో వచ్చారని. ఆ అమ్మాయిని ఆస్పత్రిలోకి పంపాను. కొంచెంసేపు పోయాక ఆయన ఓ ఉత్తరం చింపుకుంటూ వచ్చారు కోపంగా. 'పద ఇంట్లోకి పోదాం' అన్నారు. ఆ రోజు రాత్రి భోజనం చేస్తుంటే ఎవరో ఫోన్ చేశారు. వెంటనే కారు తీసుకుని వెళ్ళిపోయారు ఆయన ... మళ్ళీ ఆదివారంనాడు మరో ఉత్తరం. ఎవరు పంపారని వచ్చిన అమ్మాయిని అడిగాను.

'కల్పనమ్మగారమ్మా. నాంపల్లిలో స్కూల్ టీచర్" అంది ఆ అమ్మాయి ఉత్తరం నా కంట పడింది. చదవకుండా ఉండలేక పోయాను.

డియర్ డాక్టర్,

నేను క్రిందటి ఆదివారం రాసిన ఉత్తరం

రాలిన ముత్యాలు

.........శ్రీ సోమసుందర్.........

ముందుకుమూసే ఆధునికతని
శపించే సనాతనత్వం —
మహర్షులు తపస్సు చేసుకున్న
వనాలలోనూ, వృక్షాగాలలోనూ
చరిస్తోంది...

అందికూడా నన్ను చూడడానికి రాలేదు. మీ భార్య ఆ ఉత్తరం చూస్తారనుకోలేదు. ఈ రోజు రాత్రి ఎనిమిదింటికి... వస్తారుకదూ.

మీ
కల్పన.

నాకు ఆకాశం విరిగి మీదపడుతున్నట్టనిపించింది

'చీకటిలో కూర్చున్నారేమిటమ్మా' అంటూ వెంకన్నవచ్చి లైటు వేశాడు. ఆ రాత్రి మీ బావగారు పదిన్నరవరకూ ఇంటికి రాలేదు భోజనం టేబిల్‌మీద పెట్టేసి నేను గదిలోకి వెళ్ళి పడుకున్నాను.

ప్రతీ ఆడదీ భర్తమీద ఉపయోగించే ఆయుధం అలక. తీవ్రంగానే ఉపయోగించాను. మీ బావగారు రావడం వెంకన్న తలుపు తియ్యడం పడుకున్న నా ఒంటిమీద చెయ్యి వేసి చూసి ఆయన వెళ్ళి వడ్డించుకు తినడం అన్నీ వింటూనే ఉన్నాను భోజనంచేసి వచ్చి పడుకున్నారు.

నాకు నిద్రపట్టలేదు. తీరని కసి. నిలదీసి అడిగేయాలనుకున్నాను. ఆయన ప్రవర్తన చాలా అవమానకర మనిపించింది. నా నిట్టూర్పులు విని బావ లైటు వేశారు — బాధగా ఉందా అంటూ.

"నా వంట్లో ఎలా ఉంటే ఏం? మీ కల్పనగారెలా ఉన్నారు?" అన్నాను పొంగుతున్న కోపం అణచుకోలేక.

"ఓ అదా విషయం!"

"ఏం, అంత తేలికగా తీసేస్తున్నారు ... ఛీ. ఇంత నీచానికి దిగుతుందనుకోలేదు. స్కూలుటీచర్‌కదా, సిగ్గూ, ఎగ్గూ అక్కర లేదూ? ఛీ అంత చదువు చదివింది..."

"నువ్వూ చదువుకున్నదానివే ఇంత ఉద్రేకపడుతున్నావ్ ... ఇన్ని మాటలన్నావ్ నీ మంచేది?"

మీ బావగారి ముఖం బాధతో కుచించుకుపోయింది ఏవో అబద్ధాలాడి తనని తను వెనకేసుకొస్తారనుకున్నాను. ఇలా బాధపడతారనుకోలేదు... కొంచెం తెలివి తెచ్చుకుని అడిగాను

"కల్పన ఎవరండీ ?"

"ఈ ప్రశ్న ముందే అడిగిఉంటే. కల్పన ఒక వయ్యారి ." ప్రారంభించి చెప్పారు.

ఆయనను 'వలతో వేసుకోడానికి ఓ పన్నాగం పన్ని ఇంటికి కబురుచేసి తనేమో సింగారించుకుని కూచుందట అర్జంట్ కేసని వెళ్లిన మీ బావగారు ఆమెకు బుద్ధిచెప్పి వెంటనే వచ్చేశారు.

తరువాత జరిగినది నీకు తెలుసు. రెండో ఆదివారం ఉత్తరం ఆయన నా ఎదుటే చింపేశారు. తరువాత ఆదివారం ఉత్తరం నేనే చదివాను.

ఇందులో ఆయన తప్పేముంది. నీటుగా కనపడతారు డాక్టర్లు ... సరదాగా మాటాడతారు. ఇలాటి మగవాళ్లు కనపడితే వయసు మీరుతున్న కన్యలు ఏమో అనుకుంటారు ... తరువాత ఆయనను ఎంత బ్రతిమలాడితే ఏం లాభం...ఓ చిన్న జడివానలా ఈ ఉదంతం సాగిపోయింది. ఇప్పుడు నీ విషయంలో కూడా మనం తొందరపడకుండా జాగ్రత్తగా తరవాత కార్యక్రమం ఆలోచించాలి."

ఇది విన్న రాధిక కోపం కొంచెం తగ్గడం ప్రారంభించింది. తనే అనవసరంగా తొందరపడిందేమో! భర్తకి తనంటే ఎంత ప్రేమ! ఎంతపని చేశాను! అనుకుంది. ఇంతకీ ఆగ్రేస్ పంపి పిల్చేమో! 'ఇంకా నయం ఆవేశంలో వెర్రిమొర్రి ఉత్తరాలు రాశాను కాను' అనుకుంది రాధిక

కల్యాణి కరుణకి నిదానంగా చెల్లెలి విషయం వివరించి చెప్పింది కరుణ జాగ్రత్తగా విని 'రేఖ ఎలాంటిది' అని అడిగాడు.

"రేఖ చాలా మంచిది. వదినగారంటే ప్రేమాగౌరవం రెండూ ఉన్న మనిషి."

"మరి గోపాలం ?"

"నాకు అట్టే తెలియదు. కాని మంచి క్రమశిక్షణతో పెరిగిన బిడ్డ. రాధ చెప్పడం కూడా ఇలాంటి చెడ్డ ఆలోచనలు లేనివాడేనని కాని ఏం చెప్పగలం ?"

'ఏంచెప్పగలమూ ? ఇంకా మనం ఈ కేసుని పూర్తిగా స్టడీ చెయ్యలేదని మాత్రం చెప్పగలం."

"అయితే ఇప్పుడు ఏం చెయ్యడం ?'

"కేసుని జాగ్రత్తగా అవగాహన చేసుకోవడమే."

"పోన్లెద్దురూ, మీరూ మీ కబుర్లూ అవతల దాని బ్రతుకు పాడవుతుంటే!" కరుణ బయటకు వెళ్లిపోయాడు.

—"ఏరా ఇంత అర్జంటుగా వచ్చావ్ ?"

— డాక్టర్ జయరాం పలకరించాడు కరుణని.

"మన క్లాస్‌మేట్ విక్టర్ జ్ఞాపకం ఉన్నాడా ?"

"ఆ! ఇప్పుడు కాకినాడలో ప్రాక్టీసు చేస్తున్నాడుగా ఏం, ఏమయింది ?"

"అతని ప్రేమాయణం నీకు తెలుసా?"

"ప్రేమాయణమా, నాకు తెలీదే!"

"అతను ఫైనల్ యియర్‌లో ఉండగా

పై వారమే

కొలువు

పెద్ద కథ

గ్లోరియా అని ఓ నర్సుతో ప్రేమలో పడ్డాడు..."

"వాడి లవ్ ఎఫైర్, అన్నేళ్ల కిందటిది మాటాడానికి నువ్వొచ్చావంటే నే నమ్మను..'

"పూర్తిగా విను. వాళ్ల రొమాన్స్ వాళ్ల నాన్న పసిగట్టాడు. ఓ వారం రోజుల్లో మరి గ్లోరి విక్టర్‌కు కనపడలేదు."

'"ఏం హత్య చేయించాడా వాళ్లనాన్న?"

"ఛ! ఛ! అదేం కాదు. విక్టర్ నాన్న డి. ఎం. వో. మంచి ఫ్రెండ్స్. ఓ ఉత్తరం రాసి గ్లోరియానాను ట్రాన్స్‌ఫర్ చేయించాడు.

"ఫైన్. నీ రాకకీ, ఆ కథకీ ఏం సంబంధం?"

"ఉంది. పద చెబుతా

మిత్రులిద్దరూ కారెక్కి వెళ్లిపోయారు. ఎల్. ఐ. సి. బిల్డింగ్ వైపు

—పదిరోజుల తర్వాత గోపాలం దగ్గర నుంచి ఉత్తరం వచ్చింది

ఈమాటు ఉత్తరంకోసం చాలా ఆత్రంగా చూస్తోంది రాధిక. కొంచెం మంకుపట్టుతో తాను ఉత్తరం రాయడానికి ఇష్టపడకపోయినా, తనెందుకు ఇంత తహతహలాడుతోంది. కిందనుంచీ పోస్టురాగానే బావ తన ఉత్తరం మేడమీదికి పంపాడు ఆతృతగా విప్పి చూసింది. క్లుప్తంగా ఉంది

ప్రియమైన రాధికకు,

ఇది నా నాలుగో ఉత్తరం. నువ్ చేరిన తరువాత రాసిన కార్డుముక్క తప్ప మళ్లీ ఉత్తరం రాలేదు అమ్మ పాపకోసం (బెంగ అన్న మాట కొట్టేసి ఉంది) చాలా ఆతృతగా ఎదురుచూస్తోంది. ఉత్తరం అందిన వెంటనే వచ్చేయ్ వెలిగ్రామిస్తే స్టేషన్‌కివస్తా "

గోపాలం.

మరి ఆగలేకపోయింది రాధిక, తను గోపాలాన్ని అనవసరంగా అపార్థం చేసుకుందేమో!

ఇంతకీ తన జీవితంలోకి మరో స్త్రీ ప్రవేశిస్తేమాత్రం, తనెందుకు భయపడి పారిపోవాలి? అగ్నిసాక్షిగా, నలుగురెదుటా పచ్చటి పందిట్లో పెళ్లి చేసుకున్న తనకేం బయం? అవసరమైతే ఆ అమ్మాయితో పోట్లాడాలికాని ఇలా పారిపోయిరావడం ఎంత తెలివితక్కువ.

—ఇంక ఒక్క క్షణంకూడా ఉండకూడదనుకుంది

రాధికనీ పాపనీ స్టేషన్‌కి దిగబెట్టి వచ్చి దిగులుగా కూచుంది కల్యాణి

"ఏమిటలా ఉన్నావ్?" కరుణ అడిగాడు.

"రాధికసంగతి నాకేం తెలియడంలేదండీ ఆవేశంతో వచ్చింది. ఉద్రేకంతో వెళ్ళిపోతోంది. దీని బ్రతుకేమవుతుందో!?"

"ఆగ్రేస్‌కు ట్రాన్స్‌ఫర్ అయిఉంటుంది. ఈపాటికి మచిలీపట్నం చేరే ఉండాలి."

"మచిలీపట్నమా ?"

"ఆయన జయరాంలేడూ . వాళ్లన్నయ్య ఇన్సూరెన్స్‌లో పెద్ద ఆఫీసర్ అతను చేయిస్తానన్నాడు ఈ బదిలీ . ఇంతకీ వాళ్ళాయనదగ్గరకు మీ చెల్లెలు వెళ్ళిపోతే నీకు దిగులెందుకు ? భర్తను తనవాణ్ణి చేసుకునే చాకచక్యం ఆడదానికుండాలి "

మరో నాలుగురోజులకి రాధిక ఉత్తరం రాసింది. కరుణముందు చదివి ఇంట్లోకివచ్చి అడిగాడు "కల్పన ఎవరూ?"

"ఇంతకీ ఏం రాసింది?"

"గ్రేస్‌కు బదిలీ అయిపోయిందట. అంతా కులాసా అని రాసింది. కల్పనకు పెళ్లయిందా అని రాసింది. కల్పనెవరూ?"

"ఎవరో కల్పనలెద్దురూ, దాని బ్రతుకు ఏమౌతుందోనని భయపడ్డాను. హమ్మయ్య. ఇంక బెంగలేదు."

కల్పన గురించి చెప్పనేలేదు కళ్యాణి భర్తకి.